
ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
7
శుక్రవారం 11 అక్టోబరు 2024





జీతాల.. పంచాయితీ

- ఐదు నెలలుగా వేతనాల్లేని గ్రేడ్-5 కార్యదర్శులు
- తప్పుల తడకగా కేడర్ స్ట్రెన్త్‌తోనే జీతాల సమస్య
- ఎంపీడీవోలు, డీపీవోలు స్పందించడం లేదంటున్న ఉద్యోగులు
- ప్రభుత్వం మారినా తమ తలరాత మారకపోవడంపై ఆవేదన



గుంటూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొంతమంది గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి తయారైంది. కూటమి ప్రభుత్వం రాకతో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఠంచనుగా జీతాలు, విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్లు పడుతున్నా వీరికి మాత్రం ఐదు నెలలుగా జీతాలు లేవు. దీంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అల్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే 'ఒక పంచాయతీకి ఒక కార్యదర్శి' విధానాన్ని అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-5లకు పూర్తి స్థాయి పాలనా బాధ్యతలు అప్పగించింది. దానికి సంబంధించి గత ప్రభుత్వమే జీవో 11 ఇచ్చినా, అమలు చేయకుండా గాలికి వదిలేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రేడ్-5 కార్యదర్శులకు పంచాయతీలను కేటాయించడంతోపాటు పంచాయతీ విధులు నిర్వహిస్తున్న గ్రేడ్-5 కార్యదర్శులకి డ్రాయింగ్ అధికారాలు కల్పించేందుకు పూనుకుంది. అప్పటి వరకూ సచివాలయం డీడీవో లాగిన్‌లో జీతాలు పొందుతున్న గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు ఇకపై పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోకి బదిలీ కావాలి. అయితే ఈ బదిలీ వ్యవహారంతోనే సమస్య తలెత్తింది. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు గ్రేడ్- 5 పంచాయతీ కార్యదర్శులకు డీడీవో అధికారాలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ప్రకారం గ్రేడ్-5 కార్యదర్శుల పోస్టును సచివాలయం నుంచి తొలగించి ఎంపీడీవో కేడర్ స్ట్రెన్త్‌లోకి మ్యాప్ చేసి వారికి ఎంపీడీవో లాగిన్‌లో జీతాలు ఇవ్వాలి. అయితే గ్రేడ్-1 నుంచి గ్రేడ్-4 వరకు పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో లాగిన్‌లో 080 హెడ్ కింద జీతాలు పొందుతున్నారు. గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు మాత్రం 053 హెడ్‌ని ఎంపీడీవో లాగిన్‌లోకి తీసుకొచ్చి ఆ హెడ్ కింద వేతనాల బిల్లులు పెడుతున్నారు. ఇలా రెండు హెడ్‌ల కింద జీతాలు పెట్టడం వల్ల సమస్య తలెత్తి పలువురు గ్రేడ్- 5 పంచాయతీ కార్యదర్శుల పాలిట శాపంగా మారింది.

అధికారుల బాధ్యతా రాహిత్యం

'ఒక పంచాయతీ- ఒక కార్యదర్శి' విధానంతో 500 కంటే పైగా జనాభా ఉన్న పంచాయతీల సంఖ్యకు సమానంగా కార్యదర్శులు ఉండాలి. గతంలో క్లస్టర్ విధానం అమలులో ఉన్న కారణంగా రెండు మూడు పంచాయతీలకు ఒక కార్యదర్శి ఉండేవారు. ఆ కారణంగా ఒక ఎంపీడీవో పరిధిలో ఐదారుగురు కార్యదర్శులే ఉండేవారు. ఇప్పుడు 'ఒక పంచాయతీ- ఒక కార్యదర్శి' విధానం కారణంగా అన్ని గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు ఉండాలి. ఒక వేళ ఆ సంఖ్య తక్కువగా ఉంటే పెంచమని డీపీవోకి ఎంపీడీవో లేఖ రాసి తగిన సంఖ్యలో కేడర్‌ను సమకూర్చుకోవాలి. అలా పెరిగిన కార్యదర్శులను ఎంపీడీవో లాగిన్‌లో అప్‌డేట్ చేయాలి. అలా సరిచేసే క్రమంలో జరిగిన మార్పు చేర్పులను ఉన్నతాధికారులు రాష్ట్ర ఖజానా అధికారుల దృష్టికి తీసుకు వెళితే వారు డీవోపీపీలో అప్‌డేట్ చేస్తారు. కానీ కొన్ని జిల్లాల్లో ఎంపీడీవోలు కేడర్ స్ట్రెన్త్ సమస్యను తప్పుల తడకగా జిల్లా పంచాయతీ కార్యాలయానికి పంపించారు. మరికొన్ని జిల్లాల్లో ఎంపీడీవో కార్యాలయం నుంచి సరైన డేటా పంపినా బాధ్యతారాహితంగా డీపీవో కార్యాలయ అధికారులు తప్పుల తడకగా పంచాయతీరాజ్ కమిషనర్‌కు సమాచారం పంపారు. ఆ సమాచారాన్నే కమిషనరేట్ అధికారులు రాష్ట్ర ఖజానా కార్యాలయ అధికారులు జిల్లా, ఉప ఖజానా అధికారులకు పంపించారు. ఈ తప్పుడు సమాచారం కారణంగా చాలా మంది గ్రేడ్- 5 కార్యదర్శులు ఐదు నెలలుగా జీతాలు పొందలేక అల్లాడుతున్నారు. తమ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఐదు నెలలుగా జీతాలు రాక అగచాట్లు పడుతున్నా ఎంపీడీవోలు, డీపీవోలు కనీసమాత్రంగా కూడా స్పందించడం లేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. చాలా చోట్ల ఎంపీడీవోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే, కొన్ని చోట్ల ఎంపీడీవోలు సకాలంలో స్పందించి తప్పులను సరిచేసి నివేదిక పంపించినా డీపీవోలు పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో సమస్య పీట ముడిలా తయారైంది. ఐదు నెలలుగా జీతాలు రాని పంచాయతీ కార్యదర్శులు తమకు న్యాయం చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను వేడుకుంటున్నారు.

గ్రీన్‌గ్రేస్‌పై విజిలెన్స్

- నిర్మాణాలను పరిశీలించిన అధికారులు
- అనుమతి పత్రాలు సమర్పించాలని ఆదేశాలు
- అక్రమ నిర్మాణాలు, అధికారులపై బిగిస్తోన్న ఉచ్చు



గ్రీన్‌గ్రేస్ నిర్మాణాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

గుంటూరు(కార్పొరేషన్), అక్టోబరు 10: అనుమతి లేకుండా గుంటూరు నగర నడిబొడ్డున పట్టాభిపురంలో చేపట్టిన గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ల నిర్మాణాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించారు. విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, డీఈఈ విజయ్‌కుమార్‌లతో కూడిన బృందం గ్రీన్‌గ్రేస్ నిర్మాణాలను గురువారం పరిశీలించింది. ఎప్పటి నుంచి నిర్మాణాలు జరుగుతు న్నాయి.. ఎన్ని ఫ్లోర్లు నిర్మిస్తున్నారు.. అనుమతులు ఉన్నాయా.. లేవా అనే అంశాలను ఆ బృందం పరిశీ లించింది. అనుమతులకు సంబంధించి గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణదారుడైన వైసీపీ నేత అంబటి మురళిని విజిలెన్స్ అధికారులు పలు ప్రశ్నలు వేశారు. ఆయా ప్రశ్నలకు రెండుమూడు రోజుల్లో సమాధానం చెప్తానని ఆయన అధికారులకు చెప్పారు. అనుమతులు ఉంటే సంబంధిత పత్రాల సమర్పించాలని ఆయనకు అధికారులు సూచించారు.

సీఆర్‌డీఏ, జీఎంసీకి విజిలెన్స్ ఎస్పీ లేఖ

గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్‌కి సంబంధించి ఇచ్చిన అనుమతులపై సమగ్ర వివరాలు తెలపాలని సీఆర్‌డీఏ, జీఎంసీ అధికారులకు విజిలెన్స్ ఎస్పీ సూర్యశ్రావణకుమార్ లేఖ రాశారు. అంబటి మురళి ఇచ్చే అనుమతి పత్రాలు, సీఆర్‌డీఏ, జీఎంసీ అధికారులు ఇచ్చే పత్రాలను పరిశీలించిన తర్వాత అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో చేపట్టిన నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టనున్నారు. అధికారం అండతో అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టడంతో పాటు, కొనుగోలుదారులను మోసగించిన వ్యవహారాలపై వైసీపీ నేత అంబటి మురళి, అందుకు సహకరించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై కూడా చర్యలకు రంగం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వానికి జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు నివేదిక పంపారు. మొత్తం 18 మంది అధికారులను బాధ్యులుగా గుర్తించగా వారిపై చర్యలకు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

ఇసుక అక్రమ రవాణా..
మూడు లారీలు, రెండు ట్రాక్టర్లు సీజ్

8 లో..

స్వేచ్ఛాయుత వాతావరణంలో మద్యం వ్యాపారం
- ఉమ్మడి గుంటూరు జిల్లా ఎక్సైజ్ డీసీ డాక్టర్ శ్రీనివాస్

హోరాహోరీగా రాష్ట్ర స్థాయి కబడ్డీ లీగ్





మంగళగిరి యర్రచెరువు వద్ద దుర్గాదేవి అలంకారంలో కాళీమాత అమ్మవారు



తెనాలి మారీసుపేట: శ్రీవిద్యాపీఠంలో అమ్మవారికి శ్రీదుర్గాదేవి అలంకరణ



చేబ్రోలు మండలం శలపాడులో దుర్గాదేవిగా అమ్మవారు



గుంటూరు: బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ దుర్గాదేవిగా అమ్మవారు

జయ జయ.. దుర్గా

దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు జిల్లావ్యాప్తంగా కనులపండువగా జరుగుతున్నాయి. గురువారం అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు జరిగాయి. పలు దేవాలయాల్లో అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రధాన ఆలయాల్లో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.



విద్యానగర్ 3వ లైన్‌లో శ్రీ సాయినాథ సన్నిధానంలో దుర్గాదేవిగా అమ్మవారు



బ్రాడీపేట మెయిన్‌రోడ్డులోని కోదండ రామాలయంలో దుర్గామాతకు గాజుల అలంకరణ

- గుంటూరు

నియోజకవర్గానికో.. ఎంఎస్ఎంఈ పార్కు

- తొలుత మంగళగిరిలో ఎకరంలో ఏర్పాటు
- జిల్లాలోని ప్రభుత్వ స్థలాల సమాచారం తెప్పిస్తున్నాం
- అన్ని రంగాల్లో ఉత్పాదకత పెంచడమే లక్ష్యంగా ప్రణాళిక
- స్వర్ణాంధ్ర - 2047పై 'ఆంధ్రజ్యోతి'తో కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి



గుంటూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్(ఎంఎస్ఎంఈ) పార్కును జిల్లాలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటు లక్ష్యంగా నిర్ధేశించుకున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. స్వర్ణాంధ్ర - 2047పై 'ఆంధ్రజ్యోతి'తో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌లో ఈ అంశాలను పొందుపరుస్తున్నాం. ప్రప్రథమంగా మంగళగిరిలో ఎకరం స్థలంలో ఈ పార్కుని ఏర్పాటు చేయాలని చూస్తుండగా స్థలం లభ్యత కష్టంగా ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ ఖాళీ స్థలాల వివరాలు సేకరించి ఇవ్వమని రెవెన్యూ అధికారులను ఆదేశించాము. ఎంఎస్ఎంఈ పార్కుకి స్థలం కేటాయించే విషయాన్ని ఏపీసీఆర్‌డీఏ చూసుకుంటుంది. జిల్లాలో నూతనంగా పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం.

● వ్యవసాయంపై దృష్టి..

వ్యవసాయం, పారిశ్రామికంగా కొంతమేరకు జిల్లా అభివృద్ధి చెందింది. ఈ నేపథ్యంలో ఆయా రంగాల్లో ఉత్పాదకత పెంచడంపై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరి స్తున్నాం. చాలామంది రైతులు వరినే సాగు చేస్తున్నారు. లాభాలు గడించే ఇతర పంటలపై దృష్టి సారించేలా చేస్తాం. ప్రధానంగా కౌలురైతులకు అండగా ఉండాల నేదే లక్ష్యం. ఇందుకోసం 40 వేలకు పైగా సీసీఆర్‌సీ కార్డులు కూడా మంజూరు చేశాం.

● ఇసుక కొరతపై చర్యలు..

జిల్లాలో ఇసుక కొరత ఉన్న విషయం వాస్తవమే. కృష్ణానదికి వరదలు రాక ముందు లింగాయపాలెం, తాళ్ళాయపాలెం స్టాక్ యార్డుల్లో ఇసుక ఉన్నది. 11.40 లక్షల క్యూసెక్కుల వరదతో స్టాక్‌యార్డుల్లోని ఇసుక ప్రవాహంలో కలిసిపోయింది. కొత్తగా తాడేపల్లి మండలం గుండిమెడ, కొల్లిపరలోని బొమ్మువానిపాలెంలో ఇసుక తవ్వకాలకు నోటిఫికేషన్ జారీ చేశాం. అయితే నేటికీ 35 వేల క్యూసెక్కులకు పైగా వరదనీరు ప్రకాశం బ్యారేజ్ దిగువకు విడుదల చేస్తున్నారు. దాని వల్ల కొత్త రీచ్‌ల్లో ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నది. వరద తగ్గితే మరిన్ని రీచ్‌లకు పర్యావరణ అనుమతులు తీసుకుంటాం. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు పట్టాభూముల్లో మేట వేసిన ఇసుక తొలగింపునకు చర్యలు తీసుకొని ఇసుక కొరత సమస్యని పరిష్కరిస్తాం.

● ఫ్రీ హోల్డ్ భూములపై నివేదిక..

జిల్లాలో గత ప్రభుత్వహయాంలో ఫ్రీహోల్డ్ చేసిన భూములపై నివేదిక రూపొందిస్తున్నాం. తొలినుంచి జిల్లాలో అసైన్‌మెంట్ భూములు చాలా తక్కువ. ఇక్కడ 400 ఎకరాల్లో ఫ్రీ హోల్డింగ్ జరిగింది. సర్వే నెంబర్లు వారీగా విచారిస్తున్నాం. వాటిల్లో 38 ఎకరాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి. అందులో ఎలాంటి వివాదాలు లేవు. కొన్ని భూములు వచ్చేఏడాదికి ఫ్రీ హోల్ చేయాల్సి ఉండగా ముందుగానే చేశారు. కొన్ని భూములపై ఎవరికైతే ఫ్రీ హోల్డ్ చేశారో వారు లేరు. వీటిపై ప్రభుత్వానికి నివేదిస్తున్నాం.

● రేషన్ మాఫియాపై చర్యలు..

ఎండీయూ వ్యవస్థ రాక ముందు ప్రైవేటు వాహనాల్లో రేషన్ బియ్యాన్ని తరలించేవారు. అప్పుడు తనిఖీల్లో పట్టుకోవడం కొంత సులభతరంగా ఉండేది. అలానే రేషన్ షాపుల్లో స్టాకు రిజిస్టర్లు తనిఖీ చేసేవారు. ఎండీయూ ఆపరేటర్లు వచ్చాక వాటిల్లోనే నేరుగా దారి మళ్లిస్తుండటంతో పట్టుకోవడం కష్టమైంది. అయితే కొద్ది రోజులుగా నిఘా పెట్టి కొన్ని వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశాం. రేషన్‌మాఫియాపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిందిగా జేసీ ఆదేశించాం.

● నీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు

జిల్లాలో 160 సాగునీటి సంఘాలు, 22 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ఒక ప్రాజెక్టు కమిటీలకు ఈ నెల 16 నుంచి 20 వరకు ఎన్నికలు నిర్వహిస్తాం. డబ్ల్యూయూఏ స్థాయిలో చాలావరకు ఏకాభిప్రాయంతో ఎన్నికలు జరుగుతుంటాయి. డీసీలు, పీసీలకు మాత్రం సాధారణ ఎన్నికల వలే జరగొచ్చు.



'తలసేమియా'చిన్నారికి రూ.10 లక్షలు సాయం



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, అక్టోబరు 10 : తలసేమియాతో బాధ పడుతున్న చిన్నారి వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం తరపున రూ.10 లక్షల సాయాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆ మొత్తం చెక్కును గురువారం బాధిత కుటుంబానికి ఇచ్చారు. చిలకలూరిపేట పట్టణానికి చెం దిన ధూపాటి రవిబాబు, రోజారాణిల కుమార్తె విజయకుమారి . కొంత కాలంగా తల సేమియాతో బాధ పడుతోంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ప్రత్తిపాటి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన ఆర్థిక సాయం మంజూరు చేయించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పాత్ర చెప్పలేనిదని అన్నారు.



ఎవరెస్ట్ అధిరోహణకు బయల్దేరిన బృందంతో ఎస్ఆర్ఎం ప్రతినిధులు

ఎవరెస్ట్ అధిరోహణకు ఎస్ఆర్ఎం విద్యార్థుల బృందం



జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న ఎస్ఆర్ఎం రిజిస్ట్రార్ ప్రేమ్‌కుమార్

మంగళగిరి సిటీ, అక్టోబరు 10: సాహసోపేతమైన ఎవరెస్ట్ బేస్ క్యాంపు అధిరోహణకు ఎస్ఆర్ఎం విద్యార్థుల బృందం గురువారం బయల్దేరి వెళ్లింది. మంగళగిరిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ ఆవరణలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఎంతో సాహసంతో కూడిన ఈ యాత్రలో విద్యార్థులు పరస్పరం సహకరించుకోవాలని, విశ్వవిద్యాలయం పేరును ఇనుమడింపజేయాలని కోరారు. యాత్రలో పాల్గొంటున్న ఇంజనీరింగ్ విద్యార్థులు శ్రీహర్షిత, భవ్యశ్రీ, రమ్యశ్రీ, చందన, సోహన్ కుమార్, సంజన, వేదాంశ్, ఆదిత్య, ఆకాష్, డాక్టర్ సిద్ధార్థ, డాక్టర్ రంజన, డాక్టర్ మనస్వి, డాక్టర్ హిరాకోల నుదుటన తిలకం దిద్ది ఆశీర్వచనాలు అంద జేశారు. యాత్రకు రూపకల్పన చేసిన డాక్టర్ సిద్ధార్థ్ శంకర్ త్రిపాఠిని ప్రత్యేకంగా అభినందిం చారు. ఎవరెస్ట్ యాత్రకు బయల్దేరిన బృందం తిరిగి ఈ నెల 28న యూని వర్సిటీని చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ భరద్వాజ్, అసోసియేట్ డైరెక్టర్ ఉదయన్ భక్తి, సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, కమ్యూ నికేషన్ డైరెక్టర్ పంకజ్ పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే కూటమి లక్ష్యం

- ఒకేరోజు ఐదు మేజర్ల ఆధునీకరణ పనులకు శ్రీకారం
- చివరి భూమికీ సాగునీరు అందిస్తాం
- ఎమ్మెల్యే యరపతినేని, ఎమ్మెల్సీ జంగాతో కలిసి పాల్గొన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



ఆకురాజుపల్లె మేజర్ కాల్వ వద్ద మాట్లాడుతున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయలు



పంట కాల్వల ఆధునీకరణ పనులకు కొబ్బరికాయ కొడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే శ్రీనివాసరావు, పక్కన ఎమ్మెల్సీ కృష్ణమూర్తి

పిడుగురాళ్ల, గురజాల, అక్టోబరు 10: ప్రతి రైతు శ్రేయస్సే కూటమి లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శ్రీకారం చుట్టిన గురజాల నియోజకవర్గ పరిధిలో తంగెడ, రామాపురం, ఆకురాజుపల్లె మేజర్ల వద్ద ఎంపీ, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు స్వయంగా పొక్లెయిన్ నడిపి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు పరిధిలో గురజాల నియోజకవర్గంలోని మేజర్, మైనర్ కాల్వలు అస్తవ్యస్తంగా ఉండటంతో చివరి భూములకు సాగునీరు అందడం లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే యరపతినేని స్పందించిన విషయాన్ని ప్రస్తావించారు. సాగునీటి కష్టాలను తొలగించే పనులకు శ్రీకారం చుట్టిన యరపతినేని నిజంగా రైతుబిడ్డేనని కొనియాడారు. రైతుల పొలాలకు సంబంధించి రహదారుల ఏర్పాటుకు తాను కూడా సహకరిస్తానని, గతంలోనూ 450 కిలోమీటర్ల పంట పొలాలకు రహదారులు వేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రంలోని పంట కాల్వల దుస్థితిపై స్పందించి వాటి బాగుకు శ్రీకారం చుట్టిన యరపతినేనిని అభినందించారు. అదేవిధంగా గురజాల నియోజకవర్గ పరిధిలో 100 చెరువుల ఆధునీకరణకు ఆర్ఆర్ స్కీమ్ నిధుల కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతిపై ఆయన సంతాపం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించే లక్ష్యంతోనే ఆధునీ కరణ పనులకు శ్రీకారం చుట్టా మన్నారు. గత పాలనలో పంట కాల్వల మరమ్మతులే మరిచారని పనులు చేయకుండానే వైసీపీ హయాంలో బిల్లులు డ్రా చేసి ప్రభుత్వ ధనాన్ని సొంతానికి వాడుకోవడం వల్లనే రైతులు కష్టాల పాలయ్యారని విమర్శించారు. కాల్వల మరమ్మతులకు నిధులు రాకున్నా ముందుగా ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టానని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి కాంక్షిస్తున్నా రన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే వున్నప్పటికీ పథకాల కొనసాగింపులో ఏమాత్రం ఇబ్బంది లేకుండా చూస్తు న్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, యరపతినేని నిఖిల్, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, గండికోట వెంకటేశ్వర్లు, బడి గుంచల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ భద్రి, కటికం అంకారావు, సయ్యద్ అమీర్‌అలి, అడపా శ్రీను, నేలవల్లి బొల్లయ్య, యడ్లపల్లి నారాయణ, మేకల రాంబాబు, నెక్కంటి శ్రీను, కామిశెట్టి రమేష్, ఖాశింసైదా, పర్వతనేని రామారావు, వేముల వినోద్‌రెడ్డి, తంగెళ్ల శ్రీనివాసరావు, మామిడి రామచంద్రరావు, హసన్ అహ్మద్, వున్నం సురేష్, ముప్పాళ్ల సాంబయ్య, నంద్యాల వెంకటేశ్వరరెడ్డి, వడ్డవల్లి సాంబశివరావు, నవులూరి శ్రీరామమూర్తి, చాగంటి శ్రీను, పొట్టి శ్రీనివాసరావు, శరమాల హనుమంతరావు, ఎన్ఎస్‌పి ఇఇ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో మద్యం వ్యాపారం

- ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డీసీ డాక్టర్ శ్రీనివాస్
- మద్యం లైసెన్స్‌లకు దరఖాస్తులో వెనుకబడ్డ పల్నాడు
- గుంటూరు జిల్లాలో 127 మద్యం దుకాణాలకు గాను ఒక్కొక్కదానికి 23 దరఖాస్తులు
- నేటి సాయంత్రంతో ముగియనున్న గడువు
- తగు స్థాయిలో దరఖాస్తులు రాకపోతే మళ్లీ టెండర్లకు అవకాశం

నరసరావుపేట లీగల్, అక్టోబరు 10, పల్నాడు జిల్లాలో మద్యం వ్యాపారులు తమ వ్యాపారం స్వేచ్ఛాయుత వాతావరణంలో చట్ట పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోవడానికి తమ శాఖ సర్వదా అందుబాటులో ఉంటుందని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ డీసీ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. పట్టణం లోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం లైసెన్స్‌లకు దరఖాస్తు చేసుకోవడంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో విజయవాడలో ఒక షాపునకు 40 దరఖాస్తులు చొప్పున వచ్చాయని, ప్రథమ స్థానంలో ఉందన్నారు. గుంటూరు జిల్లాలో 127 మద్యం దుకాణాలకు గాను ఒక్కొక్క దుకాణానికి 23 దరఖాస్తులు వచ్చాయన్నారు. పల్నాడు జిల్లాలో 129 దుకాణాలకు ఒక్కొక్క దుకాణానికి 13 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. పల్నాడు జిల్లాలో ఇప్పటివరకు 129 దుకాణాలకు గాను 1677 దరఖాస్తులు, నరసరావుపేటకు 17 షాపులకు గాను 194 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ నెల 11 సాయంత్రం దరఖాస్తు గడువు ముగుస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో కేవలం మూడు నిమిషాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక వ్యాపారస్తులు సద్వినియోగపరచుకోవాలన్నారు. టెండర్ లాటరీ ప్రక్రియను ఈ నెల 14న సంబంధిత జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. లాటరీలో షాపును పొందినవారు 6 విడతలుగా లైసెన్స్ ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. షాపుల కేటాయింపు ప్రక్రియ లైసెన్స్ ఫీజుల వసూలు ఈ నెల 15న పూర్తవుతుందన్నారు. 16 నుండి నూతన మద్యం పాలసీ ప్రకారం కొత్త షాపులను ప్రారంభించనున్నట్లు, జనాభా సంఖ్యను అనుసరించి లైసెన్స్ ఫీజును నిర్ణయించినట్లు చెప్పారు. చట్ట ప్రకారం తగు స్థాయిలో దరఖాస్తులు రానట్లయితే టెండర్ల ప్రక్రియను మళ్లీ పిలిచే అవకాశం ఉంది అని తెలిపారు. ఈ మేరకు అవసరమైతే ఆయా జిల్లాల కలెక్టర్లు మళ్లీ టెండర్లు పిలిచే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో ఏ షాప్‌నకు ఎన్ని దరఖాస్తు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. పల్నాడు జిల్లాలో మద్యం వ్యాపారంలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారనే అపవాదు ఉందని అన్నారు. ఔత్సాహికులైన వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏసీ ఎం.రవి కుమార్ రెడ్డి, పల్నాడు జిల్లా రవి కృష్ణ, ఎక్సైజ్ అధికారి కే మణికంఠ, జి .సూర్యనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు

బదిలీ అయిన వారిని తక్షణమే రిలీవ్ చేయండి

మునిసిపల్ కమిషనర్‌లకు ఆదేశాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నరసరావుపేట, అక్టోబరు 10 : బదిలీ అయిన అధికారులను, ఉద్యోగులను తక్షణమే రిలీవ్ చేయాలని మునిసిపల్ పరిపాలనా విభాగం హెచ్‌వోడీ మునిసిపల్ కమిషనర్‌లను గురువారం ఆదే శించింది. 'బదిలీల బేఖాతర్' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వెలువడిన వార్తపై సదరు విభాగం స్పందించింది. మునిసి పల్ ఇంజనీరింగ్, ప్రణాళికా విభాగం, ఇతర అధికారులు, ఉద్యోగులను తక్షణమే వారి విధుల నుంచి రిలీవ్ చేయాలని కమిషనర్‌లను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కొన్ని పుర పాలక సంఘాలలో బదిలీ అయిన వారిని కమిషనర్‌లు రిలీవ్ చేశారు. ఇంకా కొన్ని మునిసిపాల్టీలలో రిలీవ్ ప్రక్రియను కొందరు కమిసనర్‌లు అమలు చేయక పోవడం గమనార్హం. ఆదేశాలను అమలు చేయని కమిషనర్‌లపై చర్యలు తీసుకొవడం జరుగుతుందని హెచ్చరించారు.

నాగార్జునసాగర్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, అక్టోబరు 10: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గురువారం నాటికి 589.00 అడుగులు ఉంది. ఇది 309.05 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,350 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 9076 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,907 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ 400 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 51,133 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 51,133 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

గోవిందపురంలో భారీ చోరీ

- రూ.15 లక్షల విలువ చేసే సొత్తు అపహరణ



అబ్బూరి హనుమయ్య ఇంట్లో వస్తువులను చిందర వందర చేసిన దొంగలు

చిలకలూరిపేట, అక్టోబరు 10: చిలకలూరి పేట మండలం గోవిందపురంలో బుధవారం రాత్రి దొంగలు స్వైర విహారం చేశారు. మొత్తం మూడు గృహాలలో ఒకేసారి భారీ చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన అబ్బూరి హనుమయ్య గృహంలో బీరువా పగలగొట్టి సుమారు రూ.15 లక్షల విలువ చేసే సొత్తు అపహరించారు. 180 గ్రాముల బంగారం, 1,300 గ్రాముల వెండి, రూ. 50 వేల నగదు చోరీ చేసిన వాటిలో ఉన్నాయి. మరో రెండు గృహాల్లోనూ దొంగతనాలు జరిగాయి. ఎంతో అనుభవం కలిగిన దొంగల ముఠా ఈ చోరీలకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. చిలకలూరిపేట రూరల్ పోలీసులు ఆరు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వివరాలు సేకరిస్తున్నారు. ఫోరెన్సిక్ నిపుణులను కూడా రప్పించి దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి చిలకలూరిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	130, 139,150
చికెన్ విత్ స్కిన్	248.00
చికెన్ స్కిన్ లెస్	258.00





అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను సీజ్ చేసిన క్రోసూరు పోలీసులు, తాడేపల్లి తహశీల్దార్ సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

ఇసుక అక్రమ రవాణా.. మూడు లారీలు, రెండు ట్రాక్టర్లు సీజ్

క్రోసూరు, అక్టోబరు 10 : కృష్ణా నది నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న మూడు లారీలను గురువారం ఉదయం సీజ్ చేసినట్టు క్రోసూరు ఎస్ఐ నాగేంద్రబాబు తెలిపారు. మూడు లారీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి లారీలు నడుపుతున్న వారిని, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ రవాణా చేసే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. వాహనాలను సీజ్ చేసిన వారిలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసరావు కూడా ఉన్నారు.

గుండిమెడ-చిర్రావూరు రీచ్‌లలో..

తాడేపల్లి, అక్టోబరు 10: తాడేపల్లి మండల పరిధిలోని గుండిమెడ క్వారీ నుండి ప్రాతూరు, చిర్రావూరు, గుండిమెడ సరిహద్దులలో రాత్రి పూట భారీగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అనుమతులు లేకపోయినప్పటికీ భారీ ఎత్తున ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. బుధవారం అర్ధరాత్రి సమయంలో గుండిమెడ క్వారీ వద్ద చిర్రావూరు, ప్రాతూరు వాసులకు ఇసుక తవ్వకాల వద్ద గొడవ జరగడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కొందరు అధికారులకు ఈ గొడవ, తవ్వకాల విషయమై సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. కాగా గురువారం ఉదయం తాడేపల్లి తహసీల్దారు సీతారామయ్య కరకట్ట మీదుగా వెళుతుండగా ఎదురుగా రెండు ట్రాక్టర్లు ఇసుక లోడుతో వస్తుండడాన్ని గమనించి వాటిని నిలిపివేశారు. ఇసుక తవ్వకాలకు ఎక్కడా అనుమతులు లేవని ఎక్కడ నుండి తీసుకువస్తున్నారని, స్లిప్పులు చూపించాలని ట్రాక్టర్ల డ్రైవర్లను అడిగారు. చిర్రావూరు నుండి వస్తున్న ఆయా ట్రాక్టర్ల డ్రైవర్లు ఎట్టి అనుమతులు చూపకపోవడంతో వాటిని అదుపులోకి తీసుకుని తహశీల్దార్ కార్యాలయం వద్దకు తరలించారు. అనధికారిక తవ్వకాలు జరిపితే ఉపేక్షించమని, రాత్రి సమయాల్లో రీచ్‌ల వద్ద గస్తీ ఏర్పాటు చేస్తామని తహసీల్దారు చెప్పారు.

32,300 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 26,903 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 32, 300 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 18,188 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	8000	16500	334	8000	16500
నెంబరు. 5	9500	13500	నెంబరు. 5	10000	14000
273	13200	13200	273	12500	13500
341	8000	16000	341	9000	16900
4884	11000	12000	4884	10000	12000
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	18500	తేజ	8500	18500
బ్యాడిగి	8000	14500	బ్యాడిగి	8000	14500
దేవనూరు డీలక్స్	8000	14500	దేవనూరు డీలక్స్	8000	16000
తెల్లకాయలు	5000	12000	తెల్లకాయలు	5000	11500

హోరాహోరీగా రాష్ట్ర స్థాయి కబడ్డీ లీగ్



మంగళగిరి సిటీ, అక్టోబరు 10: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో మంగళగిరి పట్టణంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ లీగ్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. రెండవ రోజైన గురువారం క్రీడాభిమానుల కేరింతలతో క్రీడా ప్రాంగణం కోలాహలంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 14 పురుషుల జట్లు, 14 మహిళల జట్లు తలపడుతున్నాయి. ఇరు జట్లను నాలుగేసి గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నారు. సాయం త్రం 4 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో నిర్వాహకులు క్రీడాకారులకు ఇబ్బం ది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. గురు వారం రాత్రికి లీగ్ దశ పూర్తయింది. శుక్రవారం నుంచి నాకౌట్ మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. రెండవ రోజు పురుషుల విభా గంలో పశ్చిమ గోదావరి జిల్లాపై కృష్ణా జిల్లా 11 పాయింట్ల తేడాతో గెలుపొందింది. కర్నూలుపై విజయనగరం పది పాయింట్లు, చిత్తూ రుపై గుంటూరు జిల్లా 35 పాయిం ట్లు, శ్రీకాకుళంపై కడప జిల్లా 11 పాయింట్లు, కర్నూలు జిల్లాపై ప్రకాశం జట్టు 18 పాయిం ట్లు, మంగళగిరిపై గుంటూరు జిల్లా 20 పాయింట్ల తేడాతో విజ యం సాధించాయి. మహిళల విభాగంలో కర్నూలు జిల్లాపై ప్రకా శం జిల్లా 4 పాయింట్ల తేడాతో గెలుపొందింది. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,క్రీడాభిమానులు పోటీలను తిలకించారు.



రొంపిచర్ల పోలీస్ స్టేషన్‌లో పట్టుబడ్డ బియ్యం వాహనం

రేషన్ బియ్యం పట్టివేత

రొంపిచర్ల, అక్టోబరు 10: మండలంలోని మాచవరంలో బుధవారం అర్ధరాత్రి రొంపిచర్ల పోలీసులు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనంలో 101 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. వాహనాన్ని స్వాధీనం, చేసు కొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.



ఉద్యోగావకాశాలు

- వంట చేయడంలో ఆసక్తి గల 18సం॥లు నిండిన పురుషులు కావలెను. సంప్ర॥ ఆక్వాటిక్ ఆరోమాస్, LVR క్లబ్ దగ్గర, గుంటూరు. సంప్ర॥ 9848214148. AJG-203184
- గుంటూరు ప్రీమియర్ ఏజన్సీ, ITC ప్రొడక్ట్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు నందు కంప్యూటర్ ఆపరేటర్స్ (యువతీ, యువకులు) కావలెను. Cont : 8247558653. MG-202

అమ్మకము

- గుంటూరు చంద్రమౌళినగర్, 7/3 నందు గల స్వాతి ఎవెన్యూలో 2 బెడ్ రూమ్ ఫ్లాట్ నెం. 402 (1050 Sft. West Face) అమ్మకమునకు గలదు. సంప్ర॥ 9391540788. AJG-203181

పేరేచర్ల స్థలం అమ్మకము

- గుంటూరు, పేరేచర్ల, Essar పెట్రోల్ బంకుకి అనుకొని ల్యాండ్ కన్వర్షన్ చేసిన 1.30 సెంట్లు కమర్షియల్ స్థలం అమ్మబడును. సెంటు 5 లక్షలు, బోర్, సంప్ర॥ 9989591949. AJG-203185

రియల్ ఎస్టేట్

- అమరావతి రాజధానికి దగ్గరలో తాడికొండ, పొన్నెకల్లులో అతితక్కువ ధరల్లో ఓపెన్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ సెల్ : 8498986677. AJG-203196
- అమరావతి రోడ్డు తాడికొండ, అడ్డరోడ్డు దగ్గర పొన్నెకల్లు ఊరి ప్రక్కనే 40 Acra CRDA ప్లాట్స్. సంప్రదించండి: Ravi. Cont: 9059440723. AJG-203195
- గుంటూరుకి దగ్గరలో పేరేచర్ల ORR & అనంతపురం ఎక్స్‌ప్రెస్ రోడ్డు అనుకొని ఉన్న NRI కాలేజీ ప్రక్కన అతి తక్కువ ధరలకే బ్యాంకు లోనుతో CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. సంప్ర॥ 9959127008. AJG-203194

- దసరా శుభాకాంక్షలతో... గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ఫ్లాట్స్ & UDA అప్రూవ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. Ph: 9848986831 SJA-208

FLAT FOR SALE

- గుంటూరు వసంతరాయపురం మెయిన్ రోడ్‌లో గల వాటర్ ట్యాంక్ ప్రక్కన నూతనంగా నిర్మించబడిన సాయి చంద్రిక అపార్ట్‌మెంట్ నందు గృహప్రవేశానికి సిద్ధంగా వున్న 1730 Sft. ట్రిపుల్ బెడ్ రూమ్, 1370 Sft. గల డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లు అమ్మకమునకు గలవు. సంప్ర॥ శివ - 7842143186 SJA-213

అద్దెకు

- గుంటూరు, గుంటూరువారితోట, 8వ లైన్, 3rd ఫ్లోర్, 1000 SFT, లిఫ్ట్ సౌకర్యంతో ఆఫీసులకు / క్లినిక్స్ అద్దెకు కలదు. సంప్ర॥ 91335 19353. AJG-203190
- VJA బందరు రోడ్డు, టిక్కిల్‌రోడ్డు మేనర్ ఫుడ్ ప్లాజా ఎదురు రోడ్డులో 2వ ఫ్లోర్‌లో 1500 SFT, PLUG & PLAY ఆఫీసులకు A/c, ఫర్నిచర్‌తో సహా అద్దెకు కలదు. Cell: 98484 67899 AJB -194108

EDUCATION

- Spot Admissions: BA Rs.5000, BCom 6000, BSc CSc/Elec 7000, MCom / MA English just Rs. 12,000, PLNM Degree College, Opp. ANU, Cont : 9177408565 AJG-203193
- APOSS ద్వారా డైరెక్ట్ - 10th / ఒకే సం॥లో ఇంటర్, దూర విద్యా ద్వారా BA / B.Com, B.Sc / M.A / M.Sc / MBA/ MCA శ్రీ వర్షిని, 2/6, బ్రాడీపేట, గుంటూరు-2, ఫోన్ : 0863-2246006 / 9440214612 / 9553534072 / 9652146801. RK-1786

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.


మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు

ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)



గుంటూరు : ది సినిమాస్
గుంటూరు : పోనిక్స్‌మాల్ (మైత్రి)
ఒంగోలు : గోరంట్ల సినిమాస్
ఒంగోలు : రవిప్రియమాల్

గుంటూరు : నాజ్‌థియేటర్
గుంటూరు : హరిహరమహల్
గుంటూరు : సినీప్రైమ్
గుంటూరు : బాలీవుడ్
గుంటూరు : వి. ప్లాటినో
గుంటూరు : పోనిక్స్‌మాల్ (మైత్రీ)
గుంటూరు : ది సినిమాస్
గుంటూరు : జె.ఎల్.ఇ. సినిమాస్
ఒంగోలు : గోరంట్ల సినిమాస్
ఒంగోలు : రవి ప్రియమాల్
తెనాలి : సంగమేశ్వర
నరసరావుపేట : లక్ష్మీ నరసింహడీలక్స్
చిలకలూరిపేట : విజయభాస్కర్
చీరాల : సురేష్‌మహల్
బాపట్ల : విజయకృష్ణ థియేటర్
పిడుగురాళ్ళ : గంగామహల్
పొన్నూరు : శ్రీలక్ష్మీ థియేటర్
రేపల్లె : రాజ్యలక్ష్మి థియేటర్
మాచర్ల : వెంకటేశ్వర థియేటర్
మంగళగిరి : వెంకటేశ్వర థియేటర్
ఉండవల్లి : రామకృష్ణ
సత్తెనపల్లి : శ్రీలక్ష్మీ
వినుకొండ : కీర్తి డీలక్స్
అద్దంకి : VNS థియేటర్
టంగుటూరు : వెంకటేశ్వర థియేటర్
చీమకుర్తి : కె3కె సినిమాస్





అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 98852 71281
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

బహిరంగ ప్రకటన

ICICI Bank సమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వదోదర - 390 007 కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సొత్తుం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ... అక్టోబర్ 21, 2024న ఇ-వేలం ... [illegible]

[illegible]

తేదీ:11.10.2024

సం/- అధీకృత అధికారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున



ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్ నాగలక్ష్మి

లింగ వివక్ష రహిత సమాజం కోసం కృషి చేయాలి

● కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు సిటీ, అక్టోబరు 10: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, లింగ వివక్ష రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాల్సి ఉందని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అన్నారు. గురువారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ నందు ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినులను కలెక్టర్ సన్మానించి, సర్టిఫికెట్లు అందజేశారు. కరాటే, యోగాభ్యాసం, చదరంగంలో అనిత, ఆంగ్ల విద్యలో అంజనకు, ఇటీవల సంభవించిన వరద సహాయక చర్యలందు సేవలు అందించినందుకు జి.శృతి, డి.శైలజలకు చిరుసన్మానంతో పాటు సర్టిఫికెట్లను కలెక్టర్ ప్రదానం చేశారు. అనంతరం 'బాల్య వివాహం చట్టరీత్యా నేరం - బాలల భవిష్యత్తుకు ద్రోహం' అనే వాల్ పోస్టర్లను కలెక్టర్ నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాథ్, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవితో కలసి ఆవిష్కరించారు. ఈ పోస్టర్లను జిల్లాలోని చర్చీలు, మసీదులు, ఆలయాల్లో ప్రదర్శించి అవగాహన కల్పించాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి గుంటూరు ఛైర్‌పర్సన్ పీపీ ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ విజయకుమార్, సీడీపీవో గుంటూరు అర్బన్ కే మేరీ తదితరులు పాల్గొన్నారు.

భారతావని గర్వించ దగ్గ వ్యక్తిని కోల్పోయింది

● ఎమ్మెల్యే మాధవి



రతన్ టాటా చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న గల్లా మాధవి

గుంటూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): భారతావని గర్వించదగ్గ వ్యక్తిని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే గల్లా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ కార్యాలయంలో గురువారం ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఆమె రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ దేశంలో అజాతశత్రువుగా నిలిచిన ఏకైక వ్యక్తి రతన్ టాటా అని కొనియాడా రు. రతన్ టాటా మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఉప్పు నుంచి ఉక్కు వరకు ప్రతి రంగంలో టాటా తన మార్క్ చూపి, అనేక పరిశ్రమలను భారతదేశంలో స్థాపించి లక్షలాది మందికి ఉపాధి కల్పించారన్నారు. దేశానికీ ఎప్పుడు అవసరం పడిన కూడా, ముందుండే మానవతావాది రతన్ టాటా అని శ్లాఘించారు. కార్యక్రమంలో యూ సాంబ, చింతకాయల వెంకటసాయి, సుభాని, ఆళ్ల హరి, దూదేకుల షాహిద్‌బాబు, విజయలక్ష్మి, బాషా, నంది సరస్వతి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణంపై దేశం తీవ్ర దిగ్భ్రాంతికి గురైందని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశం ఒక దిగ్గజ పారిశ్రామికవేత్తను కోల్పోయిందని అన్నారు. టాటా సంస్థలో పనిచేసే ఉద్యోగుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రతన్ టాటా కృషి చేశారని కొనియాడారు. మధ్యతరగతి కోసం నానో కారును తీసుకొచ్చిన ఘనత రతన్ టాటాదేనని, 75వ జన్మదినం సందర్భంగా 2012వ సంవత్సరంలో స్వచ్ఛందంగా ఛైర్మన్ పదవి నుంచి వైదొలగారని, పదవీ విరమణ తర్వాత వ్యక్తిగత హోదాలో 30 స్టార్టప్ కంపెనీలో పెట్టుబడులు పెట్టారని, భారతదేశంలో పారిశ్రామికంగా ఎదగడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని, అలాంటి రతన్ టాటాకు భార తరత్న ఇచ్చి గౌరవించడం సముచితమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

ఈపీఎస్ పెన్షనర్లకు ఆర్థిక భద్రత కల్పించాలి


● పెన్షనర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కేబి ప్రసాద్



ఈపీఎఫ్‌వో రీజనల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 10: ఈపీఎస్ పెన్షనర్లకు ఆర్థిక భద్రత కల్పించాలని పెన్షనర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కేబి ప్రసాద్ డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం స్థానిక కృష్ణనగర్, ఈపీఎఫ్‌వో రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏపీ రాష్ట్ర పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు కే గంగాధర్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేబి ప్రసాద్ మాట్లాడుతూ ఈపీఎస్ ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ ప్రవేశపెట్టినప్పటి నుంచి నేటి వరకు నెలకు వెయ్యి రూపాయలు మాత్రమే పెన్షన్స్ తీసుకుంటున్నామని గుర్తు చేశారు. వెయ్యి రూపాయల పెన్షన్‌తో ఎలా బతకాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ.4వేలు ఇస్తుంటే కనీసం ఆ పెన్షన్ కూడా విశ్రాంత ఉద్యోగికి ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని, కుటుంబ సభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, అయ్యర్ పెన్షన్ దరఖాస్తు ఆమోదించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈపీఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజారావు, కోటేశ్వరరావు, ఎస్ఎస్ మన్యం, జి.రవీంద్ర, బీడీ రావు తదితరులు పాల్గొన్నారు.

నవీకరించిన రైల్‌మహల్ ప్రారంభం



నవీకరించిన రైల్‌మహల్‌ని ప్రారంభిస్తున్న డీఆర్ఎం రామకృష్ణ

గుంటూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): అత్యాధునిక సౌకర్యాలతో స్థానిక అరండల్‌పేట ఒకటో లైనులోని రైల్‌మహల్‌ని నవీకరించినట్లు గుంటూరు రైల్వే డీఆర్ఎం ఎం రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన రిబ్బన్ కత్తిరించి రైల్ మహల్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ రైల్‌మహల్‌ని రైల్వే ఉద్యోగులతో పాటు ప్రైవేటు వ్యక్తులకు కూడా బుకింగ్ చేసుకొనేందుకు అవకాశం కల్పించామన్నారు. మీటింగ్స్, సెమినార్‌లు, ఫంక్షన్స్‌కి ఎంతో అనువుగా ఉంటుందన్నారు. బుకింగ్ చేసుకోదలిచిన వారు పట్టాభిపురంలోని డీఆర్ఎం కార్యాలయంలో ఒకటో అంతస్తులో ఉన్న పర్సనల్ బ్రాంచ్ వెల్ఫేర్ సెక్షన్‌లో సంప్రదించాలన్నారు.

జీహెచ్ఎంసీలో జీఎంసీ కమిషనర్ పర్యటన



హైదరాబాదులో వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు (కార్పొరేషన్), అక్టోబరు 10: గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో వివిధ కేటగిరులుగా ఆస్తి పన్ను విధింపు, వసూళ్లు, సమగ్ర రహదారి నిర్వహణ విధానం, ఆర్థిక వనరులు, ముఖ్యమైన ప్రాజెక్టులను గుం టూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బృందం గురువారం పరిశీలించింది. ఒడిస్సా, తెలంగాణ రాష్ట్రాల్లోని మున్సిపల్ కార్పొరేషన్లలో అమలు చేస్తున్న కార్య క్రమాల స్టడీ టూర్‌లో భాగంగా గురువారం జీహెచ్ఎంసీలో అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రాజెక్టులను నగర కమిషనర్ బృందం పరిశీలించింది. హైదరా బాదులో అమలు చేస్తున్న సమగ్ర రహదారి నిర్వహణ విధానాన్ని కమిషనర్ బృందం పరిశీలించి, విధి విధానాలను తెలుసుకున్నారు. ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా హైదరాబాదు ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పాయింట్, ఆర్‌డీఎఫ్, విండ్రో కంపోస్ట్ యూనిట్లను సమగ్రంగా పరిశీలించి, నిర్వహణ, పనితీరు, ఖర్చులను అధికారులు వివరించారు.

ప్రజలతో మమేకమవటం కోసమే 'మీ వెంటే నేను'

● ఎమ్మెల్యే గల్లా మాధవి

● మిర్చియార్డు మహిళా కార్మికులతో ముఖాముఖి



మిర్చియార్డులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

గుంటూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలతో మమేకమవడం కోసమే 'మీ తోనే నేను - మీ వెంటే నేను' అనే కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే గల్లా మాధవి చెప్పారు. గుంటూరు 29వ డివిజన్ రామిరెడ్డినగర్, జూట్ మిల్ కాలని, భవానిపురంలో ఆమె ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం జరిగింది. సుమారు 40 మంది పారిశుధ్య కార్మికు లు, అధికారులు ఈ డ్రైవ్‌లో పాల్గొని మూడు ప్రాంతాల్లో డ్రైనేజీల్లో మురుగు, సిల్టు, చెత్తను పూర్తిగా తొలగించారు. రామిరెడ్డినగర్ వాసులు రోడ్లు, సైడ్ కాలవలు, కరెంట్ పోల్స్ కావాలని కోరారు. వాటి పరిష్కారానికి కావాల్సిన అనుమతులు, నిధుల అంచనా తదితర అంశాలను తాను పరిశీలిస్తానని ఎమ్మెల్యే హామినిచ్చారు. మిర్చియార్డు మహిళా కార్మికులతో మాట్లాడారు. మహిళలకు మరుగుదొడ్లు కూడా యాజమాన్యం ఏర్పాటు చేయటం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేయగా, యాజమాన్యం మరుగుదొడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ సుభాని, హనుమంతరావు, పసు పులేటి నరసింహరావు, పిన్నబోయిన శివ, భాస్కర్, రామ్ ప్రసాద్, ఒర్సు శ్రీను, మీనాక్షి, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిపై అమ్మవారి కృప ఉండాలి

దసరా ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే మాధవి కుటుంబసమేతంగా విజయ వాడలో కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృప ప్రతి ఒక్కరి మీద ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

ఆలయాల్లో అర్చకులకు ప్రాధాన్య జీవోపై హర్షం

● బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌శర్మ

గుంటూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో అర్చకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు. 223పై హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఇదే సమయంలో అనుమానం కూడా ఉందని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ అన్నారు. గురువారం బ్రాడీపేటలోని బ్రాహ్మణ చైతన్య వేదిక కార్యా లయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికిప్పుడు ఈ జీవో ద్వారా దేవాలయ ఆగమ సంప్రదాయాల, ఆచారాల పరిరక్షణ అనేది అర్చకులకు అప్పజెప్పడం దేవదాయ శాఖలో అధికారులకు మింగుడు పడని అంశమన్నారు. ఈ జీవోతో పాటు దేవదాయ శాఖలో ఉన్న అన్య మతస్తుల్ని తొలగించి వేరే శాఖలోకి బదిలీ చేసే విధంగా మరో ఉత్తర్వులు జారీ చేస్తేనే రాష్ట్రంలో దేవాలయ, అర్చక వ్యవస్థ బతికి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుత ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ గత జగన్ ప్రభుత్వంలో ఇదే శాఖలో ఎన్నో అరాచకాలు, అక్రమాలు చేశారని, ఆయన్ని ఇప్పటికీ కూటమి ప్రభుత్వం ఎందుకు కమిషనర్‌గా కొనసాగిస్తుందో అర్థం కావడం లేదన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీల మేరకు అర్చకులకు జీతాలను రూ.15 వేలకు పెంపు, ధూపదీప నైవేద్యాల కింద రూ.10 వేలు సమకూర్చటం, తదితర అంశాలపై శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శబరి, వడ్డమాను ప్రసాద్, చిలుమూరు ఫణి, వంగవీటి చైతన్య, కూరపాటి కిషోర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయించేందుకు యత్నిస్తున్న యువకుడి అరెస్టు

● మూడున్నర కిలోలకు పైగా గంజాయి స్వాధీనం

గుంటూరు, అక్టోబరు 10: గంజాయి విక్రయిస్తున్న కేసులో నిందితుడిని పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని మీడియా ఎదుట హాజరుపరిచారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వీరేంద్రబాబు వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన తుపాకుల వెంకటేశ్వరరావు అలియాస్ వెంకటేశ్వర్లు గురువారం శ్యామలానగర్ రైల్వే గేటు దగ్గరలో రైల్వే డీఆర్ఎం ఆఫీస్ రోడ్డులో రైల్వే ట్రాక్ పక్కన గంజాయి విక్రయించేందుకు యత్నించాడు. ముందస్తు సమాచారం మేరకు సీఐ వీరేంద్రబాబు, సిబ్బంది అక్కడికి వెళ్లగా, వారిని చూసి నిందితుడు పారిపోయేందుకు యత్నించగా అతన్ని పట్టుకున్నారు. అతని వద్ద 3 కిలోల 780 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వెంకటేశ్వర్లుపై మార్కాపురం, గుంటూరులోని కొత్తపేట, పాత గుంటూరు, నగరంపాలెం, లాలా పేట, నల్లపాడుతో పాటు ఇతర పోలీస్‌స్టేషన్లలో సుమారు 30కి పైగా కేసులు ఉన్నట్లు తెలిపారు.

సమకాలీన రాజకీయ పరిణామాలపై 21న సభ

గుంటూరు(తూర్పు), అక్టోబరు 10: సమకాలీన రాజకీయ పరిణామాలపై ఈనెల 21వ తేదీ సాయంత్రం 4గంటలకు స్థానిక వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ జరుపుతున్నట్లు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావులు తెలిపారు. గురువారం, బ్రాడీపేట సీపీఎం జిల్లా కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సభకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు హాజరౌతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వై.నేతాజి, కే.నళినీకాంత్, బైరగాని శ్రీనివాసరావు, కే అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొరిటెపాడు మార్కెట్ దుకాణాల లీజుపై వివరాలు సమర్పించండి

● పూర్తి వివరాలతో కౌంటర్ వేయండి

● జీఎంసీ అధికారులకు హైకోర్టు ఆదేశం

● తదుపరి విచారణ 14కి వాయిదా

అమరావతి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని కొరిటెపాడు కూరగాయల మార్కెట్‌లో దుకాణాల లీజుకి సంబంధించి వ్యాపారులు, జీఎంసీ మధ్య జరిగిన ఒప్పందం, 1998 నవంబర్ 26న అధికారులు ఇచ్చిన ప్రొసీడింగ్స్ వివరాలు సమర్పించాలని మున్సిపల్ అధికారులను హైకోర్టు గురువారం ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, జీఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్‌లకు నోటీసులు జారీ చేసింది. దుకాణాల విషయంలో యథాతథ స్థితి పాటించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న పిటిషనర్ అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. విచారణను ఈ నెల 14కి వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ ఎం.కిరణ్మయి ఉత్తర్వులు జారీ చేశారు. కొరిటెపాడు మార్కెట్‌లోని షాపులను ఖాళీ చేయాలంటూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గత నెల 26న నోటీసులిచ్చారు. దీన్ని సవాల్ చేస్తూ పలువురు చిరువ్యాపారులు, చేతివృత్తుల సంఘం అధ్యక్షుడు బీఎస్ఆర్ కృష్ణారెడ్డి, మరికొందరు కూరగాయల వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. కార్పొరేషన్ ఉత్తర్వులను రద్దు చేసి లీజుకిచ్చిన షాపుల్లో తమను కొనసాగించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాజ్యం గురువారం విచారణకు వచ్చింది. కార్పొరేషన్ తరఫున ప్రభుత్వ సహాయ న్యాయవాది ఎ.వినీత్ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి ఈ వ్యవహారంపై తగిన నిర్ణయం తీసుకొనేందుకు లీజు ఒప్పం దంపై 1998 నవంబర్ 26న అధికారులు ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను పరిశీలించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

రూరల్ ఈఆర్‌వో కార్యాలయం ఏఏవోగా చంద్రశేఖర్

గుంటూరు, అక్టోబరు 10: సీఆర్‌డీఏ సర్కిల్ పరిధిలోని రూరల్-1 విద్యుత్ రెవెన్యూ కార్యాలయం (ఈఆర్‌వో) అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ఏఏవో)గా బి. చంద్రశేఖరరావు పాతగుంటూరు మెయిన్ రోడ్డులోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. చంద్రశేఖర్ గతంలో పల్నాడుతో పాటు గుంటూరు రూరల్ ఈఆర్ వోలో, గుంటూరు టౌన్-2 డివిజన్ కార్యాలయంలో జేఏవోగా పనిచేశారు. వినుకొండ ఈఆర్‌వోలో పనిచేస్తూ ఏఏవోగా పదోన్నతి పొంది ప్రకాశం జిల్లా కందుకూరుకు బదిలీ అయ్యారు. తాజా బదిలీల్లో భాగంగా సీఆర్‌డీఏ సర్కిల్ పరిధిలోని రూరల్ ఈఆర్‌వో కార్యాలయం ఏఏవోగా ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించటంతో పలువురు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు.



ఏఏవో చంద్రశేఖర్‌ను పుష్పగుచ్ఛంతో అభినందిస్తున్న ఉద్యోగులు, సంఘాల నాయకులు

కరుణించు.. కనకదుర్గమ్మా

● కనుల పండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు



సంపత్‌నగర్‌లో శారద పరమేశ్వరీ ఆలయంలో డ్రైఫ్రూట్, ఫ్రూట్స్ అలంకరణలో దుర్గాదేవి



అరండల్‌పేట అష్టలక్ష్మీ ఆలయంలో దుర్గాదేవిగా అమ్మవారు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 10: భక్తులను కరుణించే జగన్మాత శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. గురువారం అమ్మ వారికి విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు జరిగాయి. గోపూజ, సువాసిని, కుమారి పూజలు, సామూహిక కుంకుమార్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పలు దేవాలయాల్లో అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. సాముహిక తులసి పూజలు, మహా విద్య హోమం, సహస్ర నామార్చనలు నిర్వ హించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అం దుకున్నారు. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాలను పాలక వర్గ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

● గుంటూరు, అక్టోబరు 10: ఏటుకూరు రోడ్డులోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారు గురువారం కాళికాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అలానే పొన్నూరు రోడ్డులోని సంగడిగుంట కనకదుర్గమ్మ ఆలయంలో, లాలాపేట గంటల మ్మ చెట్టు వీధిలోనున్న వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మ వారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. చుట్టుగుంట పోలేరమ్మ తల్లి ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రాడీపేట మెయిన్‌రోడ్డులోనున్న కోదండరామాలయంలో అమ్మవారు గాజుల అలంకరణతో దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. సంగడిగుంటలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని ఎమ్మెల్యే ఎండీ నసీర్, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



కన్యకా పరమేశ్వరి ఆలయంలో కాళికాదేవి అలంకరణలో అమ్మవారు



సంగడిగుంటలో కనకదుర్గమ్మ ఆలయంలో మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



స్థానిక మారుతినగర్‌లో కంచి కామకోటి పీఠ మారుతి దేవా లయంలో దుర్గాదేవిగా అమ్మవారు

ప్రభుత్వోద్యోగుల డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీలపై అవగాహన

● ఈదర వీరయ్య

గుంటూరు, అక్టోబరు 10: ప్రభుత్వ ఉద్యోగుల డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీల గురించి రాష్ట్ర పెన్షన్‌దారుల చరా వేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య ఒక ప్రకటనలో వివరించారు. ఉన్నత పదవికి ప్రమోషన్ కోసం అర్హులైన ఉద్యోగుల ఎంపికలో వార్షిక రహస్య నివేదికలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. డీసీసీలు ముఖ్యంగా ఈ నివేదికల ఆధారంగానే ఉద్యోగి ప్రతిభను నిర్ధారిస్తాయన్నారు. ఈ వార్షిక రహస్య నివేదికలు సంబంధిత ఉద్యోగి తన లోపాలను సరిదిద్దుకొనుటకు ప్రజాసేవలో తమ ప్రతిభా సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు, క్రమశిక్షణ అలవర్చుకొనుటకు అవకాశం కల్పించటానికి ఉద్దేశించినట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు దోహదపడే విధంగా ఏ విధమైన దురభిప్రాయం లేకుండా తన ఆధ్వర్యంలో పనిచేసే ఉద్యోగి లక్షణాలు నిష్పక్షపాతంగా బేరీజు చేయాల్సిన గురుతర బాధ్యత ఆ నివేదిక ఇచ్చే అధికారులపై ఉందన్నారు. నిజానికి ఉద్యోగి విధి నిర్వహణను దృష్టిలో ఉంచుకొని ఈ రిపోర్టులు రాయాలి, కానీ అధిక భాగం ఉద్యోగి తన విధుల్లో సామర్థ్యం చూపకున్నా అధికారి అప్పగించిన తన సొంత పనులు తన అజ్ఞానుసారం చేసిన వారికి అనుకూల రిమార్కులు రాస్తున్నారన్నారు. అలా చేయని వారికి అడ్వర్స్ రిమార్కులే, విధి నిర్వహణ సక్రమంగా నిర్వర్తించే వారికి ఏసీఆర్‌లను, శాటిస్‌ఫ్యాక్టరీ, నాట్ బ్యాడ్ లేదా యావరేజ్ అని ముక్తసరి రిమార్కులతో సరిపుచ్చుతున్నారన్నారు. ఈ విధానం వల్ల సమర్థులైన అధికారులు వ్యక్తిగత మెప్పుపొందే జూనియర్లే ముందుగా ప్రమోషన్లు కొట్టేస్తున్నారన్నారు. డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ రూల్స్‌లో గ్రేడింగ్ స్వస్తి చెప్పినప్పటికీ ఏసీఆర్ నమూనాలో నుంచి ఈ అంశం తొలగించినందున ఆచరణలో తమకు తోచిన గ్రేడింగ్‌నే ఇస్తూ ఉన్నారన్నారు. ప్రమోషన్ పొందేందుకు పరిశీలించదగిన ఉద్యో గులను వారి పరిశీలనకు వచ్చిన డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ సమావేశమైన రెండు సంవత్సరాలు దాటిన తరువాతనే క్రమశిక్షణా చర్యలు పెండింగ్‌లో ఉన్నా ఉన్నత పదవికి ప్రమోట్ చేయవచ్చన్నారు. విచారణలో నిర్దోషిగా తేలితే తర్వాత తాత్కాలిక ప్రమోషన్‌ను క్రమబద్ధీకరించి జూనియర్‌తో సమానంగా సీనియార్టీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అయితే డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ సిఫార్సులను విభేదించి నిర్ణయం తీసుకునే ముందు తగిన కారణాలను అధికారులు నమోదు చేయాలని వీరయ్య తెలిపారు.

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్ర॥ 99854 11213 99854 11225 99854 01877 99854 04047 99854 01614

నగరం నడిబొడ్డున మురికినీటి చెరువులా?

● ఎమ్మెల్యే నసీర్ విస్మయం



సమస్యలపై ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): నగరం నడిబొడ్డున పెద్దకుంటలాగా ఉన్న మురుగునీటి నిల్వను చూసి ఎమ్మెల్యే నసీర్ విస్మయం వ్యక్తం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని నెహ్రూనగర్, బుచ్చయ్య తోట, సీతానగరం, ఆర్టీసీ కాలనీ తదితర ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు కిందకు వెళ్లే మార్గం లేక వెంకట్రావుపేట పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో ఐదు అడుగుల మేర నిల్వ ఉండడాన్ని చూసి ఆయన ఆశ్చర్యపోయారు. నియోజకవర్గాన్ని ఎంతో అభి వృద్ధి చేశామని చెప్పుకునే గత పాలకులు జియావుద్దీన్ నగర శివారున ఉన్న వెంకట్రావుపేటలో ఉన్న ప్లాట్లు, పొలాల్లో నిల్వ ఉన్న మురికినీటి చెరువును చూసి సిగ్గుపడాలని అన్నారు. డ్రైనేజీ నీరు నిల్వ ఉండటం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వెంటనే ఆ నీరు నందివెలుగు రోడ్డు గుండా గుంటూరు బయటకు వెళ్లేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి ఒక నెలలో పనులు మొదలు పెట్టాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కాలనీలోని రోడ్లను సర్వే చేసి ఆక్రమణలను తొలగించి రోడ్డుకి ఇరువైపులా కచ్చా డ్రెయిన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్, సర్వే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దిలీప్, మువ్వ శైలజ, కోట పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలు పరిష్కరించాలి

● జడ్పీ సీఈవోకు ఏపీటీఎఫ్ నాయకులు వినతిపత్రం



జడ్పీ సీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

గుంటూరు(విద్య), అక్టోబరు 10: ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జడ్పీ సీఈవో వి.జ్యోతిబసును కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ప్ర త్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలు 15రోజుల్లోగా పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు పి.నాగశివన్నారాయణ, ఎం శ్రీనివాసరావు, ఆర్ బాలరాజు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'మెప్మా'లో డిజిటల్ మార్కెటింగ్‌కు శ్రీకారం

● డైరెక్టర్ ఎన్ తేజ్‌భరత్

గుంటూరు సిటీ, అక్టోబరు 10: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మరో సంచలన నిర్ణయం తీసుకుంది. సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో డిజిటల్ మార్కెటింగ్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్‌భరత్ గురువారం వెల్లడించారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మార్కెట్ ద్వారా అమ్మడానికి డిజిటల్ మార్కెటింగ్‌లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టామన్నారు. హ్యాండీ క్రాఫ్ట్, టెక్స్‌టైల్స్, జ్యూలరీ, ఫుడ్ ఉత్పత్తులను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ-కామర్స్ (ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) వేదిక ద్వారా పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను విక్రయిస్తుందని తెలిపారు. తద్వారా సూక్ష్మ, చిన్న తరహా ఉత్పత్తి దారులను సైతం డిజిటల్ విప్లవంలో భాగస్వామ్యులు అవుతారని, తద్వారా వారి ఆదాయ మార్గాలు పెంపొందుతాయని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద మహిళల జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు మెప్మా డిజిటల్ మార్కెటింగ్ ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. అంతమాత్రమే కాకుండా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో నెలకు రెండు రోజుల పాటు 'మెప్మా బజారు'లను ఏర్పాటు చేసి స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకం చేపడుతామని వెల్లడించారు.

యూటీఎఫ్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు కేంద్రం

గుంటూరు(విద్య), అక్టోబరు 10: స్థానిక బ్రాడీపేటలోని యూటీఎఫ్ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కేంద్రాన్ని గురువారం ఏర్పాటు చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ 2007 నుంచి పీడీఎఫ్ ఎమ్మెల్సీలు ఫోరమ్ గా ఏర్పడి ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అర్హత ఉన్న వారు ఓటర్లుగా నమోదుకావాలని సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, కళాధర్ పాల్గొన్నారు.

లడ్డూపై జోక్స్ వేయటం హాస్యాస్పదం

● మాజీ మంత్రి సాకే శైలజానాథ్

గుంటూరు, అక్టోబరు 10: ఇటీవల ఢిల్లీ వెళ్ళిన సీఎం చంద్రబాబు రాష్ట్ర సమస్యలను గాలికొదిలేసి ప్రధాని వద్ద తిరుమల లడ్డూపై జోక్స్ వేయటం హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శించారు. రాజీవ్‌గాంధీ భవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయటంలో కూటమి ప్రభు త్వం విఫలమైందని ఆందోళన వ్యక్తం చేశారు. కూరగాయల నుంచి సరుకుల వరకు ఏమీ కొనలేని పరిస్థితి నెలకొందన్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం నోరెత్తకపోవటం విచారకరమన్నారు. ప్రత్యేక హోదా గురించి మర్చిపోయి రాజకీయ విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశా రు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, కొరివి వినయ్‌కుమార్, గడ్డం పాల్ విజయ్‌కుమార్, బిళ్ళా సునీల్‌కుమార్, ఇంతియాజ్, జాన్‌బాబు, చంద్రపాల్ పలువురు నాయకులున్నారు.

క్రీడాకారులకు అభినందనలు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 10: ఇటీవల రాజమండ్రిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు 13 బంగారు, 9 వెండి, 12 రజతం పతకా లు మొత్తం 34 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక నవభారత్‌నగర్ లో నాథ్ వెల్నెస్ కార్యాలయంలో అభినందన సభ జరిగింది. ముఖ్య అతిధులు గా రోటరీ ప్రేరణ సభ్యురాలు కే చందన, నాథ్ వెల్నెస్ డైరెక్టర్ నూతలపాటి గోపీ నాథ్ హాజరై క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అథ్లె టిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ మాట్లాడు తూ పతకాలు సాధించిన క్రీడాకారులు ఈ నెల 17 నుంచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్‌జోన్ అథ్లెటిక్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫు న పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కోచ్‌లు సీహెచ్ వి.రాజు, నాని, కె. అరుణ్‌కుమార్, పి.ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలనకు రానున్న నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్‌చంద్

గుంటూరు సిటీ, అక్టోబరు 10: ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించేందు కు నీతి ఆయోగ్ సభ్యుడు ప్రొఫెసర్ రమేష్ చంద్ శుక్రవారం జిల్లాకు వస్తున్నా రని జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు, ఆ తదుపరి మంగళగిరి మండలం లోని నూతక్కి గ్రామాలను సందర్శిస్తారని తెలిపారు. రేవేంద్రపాడులో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న వరి, నూతక్కిలో అరటి, పసుపు తోటలను పరిశీలిస్తారని వెల్లడించారు. స్థానిక రైతులతో కూడా నీతి ఆయోగ్ సభ్యుడు ప్రొఫెసర్ రమేష్‌చంద్ భేటీ అవుతారని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింట్ అయిన డి.నెం. 7-11-176/1, కాకుమానువారి తోట, గుంటూరు సిటీ కాపురస్థురాలు గండికోట అనూరాధమ్మ (35) W/o. బాలయ్య గారు దీని వలన విషయము. ది. 10-5-2024వ తారీఖున ఇంటి వద్ద నుండి అరండల్‌పేట 16వ లైనులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు వరకు ఆటోలో ప్రయాణిస్తుండగా ది. 03-04-1969న కాకాని పుండరీకాక్షయ్య గారి నుండి నా క్లయింటు పేరిట సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ గుంటూరు వారిచే రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 1243/1969 మార్గం మధ్యలో జారి పోయినది. ఎంత వెతికినను నేటి వరకు దొరకలేదు కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్సులో గానీ క్రింది నెంబరుకు గానీ సంప్రదించగలరు. సదరు దస్తావేజును దుర్వినియోగం చేసిన ఎడల చట్టపరమైన చర్యలకు బాధ్యులు అగుదురని తెలియజేయడమైనది.

ఇట్లు : చిగురుపాటి రవీంద్రబాబు, అడ్వకేటు, గుంటూరు. సెల్ : 9985177987.

అమరావతి కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం

● పురపాలక సంఘ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట అక్టోబరు 10: అమరావతి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ శేషన్న తెలిపారు. స్థానిక చెంచుపేట అమరావతి కాలనీలో గురువారం అమరావతి కాలనీ గృహ యజయానులతో పురపాలక సంఘ కమిషనర్ శేషన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టి తీసుకొని వెళ్లి అధికారుల సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గుమ్మడి నారాయణ రావు, జి పూర్ణచంద్రరావు, బి రాంమ్మోహన రావు, వై వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్నమాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాధవి దంపతులు

కొలకలూరులో ఆలపాటి దంపతులు ప్రత్యేక పూజలు

తెనాలి రూరల్, అక్టోబరు 10: మండలంలోని కొలకలూరులో ప్రసిద్ధిచెందిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాధవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయానికి విచ్చేసిన ఆలపాటి దంపతులు స్వామివారిని దర్శించి అనంతరం హోమపూజల్లో పాల్గొని వేద పండితుల ఆశీస్సులు అందుకున్నారు. పలువురు భక్తులు, కూటమి శ్రేణులుపాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వినుకొండ బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **నంబూరి బాబురావు** గారి కుమారుడు **భరత్** గారి ఆస్తిని తనఖా పెట్టుకొని **నంబూరి శివపార్వతి** గారు ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు **నంబూరి శివపార్వతి** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు** : ప్రకాశం జిల్లా, మార్కాపురం రి.డి., యర్రగొండపాలెం సబ్.డి. త్రిపురాంతకం రెవిన్యూ గ్రామము మరియు గ్రామ పంచాయితీలో ఈ రోజు నేను నీకు విక్రయించి స్వాధీన పరచిన ఆస్తికి వివరములు సర్వే నెం. 132 ఫులజ యు 4.97 సెంట్లు పైకి 124 చ.గజ లేక 104.16 చ.మీ. గల నమీపమ్న డో.నెం. 6-35 గల ఖాళీ స్థలమునకు హద్దులు **తూర్పు** : షేక్ నాగూర్ వలి గారి స్థలము ఈ వైపు కొలత 45 అడుగులు, **పడమర** : తమ్మినేని వెన్నెరెడ్డి గారి స్థలము ఈ వైపు కొలత 52 అడుగులు, **ఉత్తరం** : చితిరాల సత్యనారాయణ గారి స్థలము ఈ వైపు కొలత 21 అడుగులు, **దక్షిణం** : 15 అడుగుల వెడల్పు గల రోడ్డు. ఈ వైపు కొలత 25 అడుగులు. ఈ హద్దులకు కొలతలకు లోపుగు 124 చ.గ.లు గల ఖాళీ స్థలము మాత్రము. DOC NO : 1690/2016, S.R.O. యర్రగొండపాలెం.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,
న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు.
సెల్ నెం.9030595227, 9848052914.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వినుకొండ బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **గుజ్జుల మస్నేరెడ్డి** గారి కుమారుడు **అంజిరెడ్డి** గారి ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు **అంజిరెడ్డి** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు** : పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి., వినుకొండ సబ్.డి., బొల్లాపల్లి మండలం, బొల్లాపల్లి గ్రామ పంచాయితీలోని నా హక్కు దాకలా ఈ రోజున నీకు దఖలు పరుచు బొల్లాపల్లి గ్రామ డి.నెం. 156దు దాఖలా య. 0-47 1/2 ట్లు మెరక భూమికి హద్దులు **తూర్పు** : నా తాలూకు (గుజ్జుల కొండమ్మ) గారి భూమి. **పడమర** : షేక్ మౌలాలి గారి భూమి. **ఉత్తరం** : గుజ్జుల నాగరత్నమ్మ గారి భూమి. **దక్షిణం** : గంగిరెడ్డి కోటిరెడ్డి గారి భూమి. ఈ హద్దుల మధ్య గల య. 0-47 1/2ట్లు శేరి మెరక భూమి. DOC NO : 9594/2023, S.R.O. వినుకొండ.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,
న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు.
సెల్ నెం.9030595227, 9848052914.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

అసిస్టెంటు కమిషనర్

తెనాలి, మారీసుపేట అక్టోబరు 10: పటణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని మున్సిపల్ అసిస్టెంటు కమీషనర్ లక్ష్మీపతిరావు ప్రజలకు సూచించారు. గురువారం పట్టణంలోని 7వ డివిజన్‌లోని 35, 36, 37, 38వవార్డుల్లో జరుగుతున్న పారశుధ్య పనులను పురపాలక సంఘ అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త, పొడిచెత్త, ప్రమాదకర చెత్త అను మూడు బుట్టల విధానాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

తెనాలి క్రైం, అక్టోబరు 10: రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్‌పీ ఎస్‌ఐ జి.వెంకట్రావు గురువారం తెలిపారు. తెనాలి-ఒంగోలు ప్రధాన రైలు మార్గంలో తెనాలి-చుండూరు స్టేషన్స్ మధ్య 40-45 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండగా గుర్తించడం జరిగిందన్నారు. మృతిని ఒంటిపై బ్లాక్ డిజైన్ చొక్కా, బ్లాక లర్ షర్ట్ ఉన్నాయని, మృతుని వద్ద ఎలాంటి వ్యక్తిగత గుర్తింపు, ఆధారాలు లభించకపోవడంతో కేసు నమోదుచేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.



దుర్గాదేవిగా పెదకాకాని భ్రమరాంబ అమ్మవారు



పెదరావూరు సుబ్రహ్మణ్యపురంలో ...



పొన్నూరులో దుర్గా దేవిగా కనకదుర్గా దేవి



దుర్గా దేవిగా వాసవి కన్యకా పరమేశ్వరి



నందివెలుగులో కనకదుర్గాదేవిగా...

దుర్గాదేవికి విశేష పూజలు

పెదకాకాని, అక్టోబరు 10: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం పెదకాకాని భ్రమరాంబ అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచారు.

● తెనాలి, మారీసుపేట అక్టోబరు 10: గంగానమ్మపేటలోని శ్రీవిద్యాపీఠం సాలిగ్రామ మఠం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో దశరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం బాలస్వామి పర్యవేక్షణలో దుర్గాష్టమి రోజు అమ్మవారు శ్రీదుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం రాత్రి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సతీమణి మనోహరం పాల్గొన్నారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేక, శ్రీచక్రార్చన, విశేష గోక్షీరాభిషేకాలను నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చలను నిర్వహించారు.

● తెనాలి రూరల్: మండలంలోని నందివెలుగు శ్రీ అగస్త్యేశ్వరస్వామి వారి ఆలయంలో కనకదుర్గమ్మ అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం కనకదుర్గగా దర్శనమిచ్చారు.

● తెనాలి రూరల్: మండలంలోని పెదరావూరులోని సుబ్రహ్మణ్యపురంలోని అభయహస్త సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయంలో శారదాదేవి అమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, చండీహోమం సుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకాలు, శారదాదేవికి సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు.

● కొల్లిపర: మండల కేంద్రం కొల్లిపరలో గంగా పార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీదుర్గాదేవిగా, శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధన స్వామి దేవాలయంలో భవానీదేవిగా, శ్రీషిర్డీసాయి బాబా మందిరంలో దుర్గాదేవిగా, ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శ్రీగాయత్రిదేవిగా, శ్రీవీరభద్రస్వామి కాలనీలో శ్రీదుర్గాదేవిగా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

● పొన్నూరు టౌన్: దేవీ శరన్నవరాత్రి వేడుకలో భాగంగా గురువారం దుర్గాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. అమ్మవారు సింహ వాహనంపై ఆశీనులైన దుర్గాదేవిగా దర్శనమిచ్చింది. పట్టణ శివారులోని జీబీసీ రోడ్డులోని కనకదుర్గా భవానీ ఆలయంలో దుర్గాష్టమి పూజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. దుర్గాదేవి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. చేబ్రోలు మండలం శలపాడులోని నవరాత్రి మండపంలో అమ్మవారు దుర్గాదేవిగా అలంకరించారు.



తెనాలి వాసవీ ఆలయంలో



పట్టాభిరామస్వామి ఆలయంలో

● తెనాలి అర్బన్: పట్టణంలోని దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారిని గురువారం దుర్గాదేవిగాను, మహిషాసురమర్దినిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయంలో అమ్మవారిని దుర్గాదేవిగాను, రాజరాజేశ్వరి అమ్మవారిని చండికాదేవిగాను అలంకరించారు. నవరాత్రి ఉత్సవాల ప్రసాదాలకు ప్రముఖ వ్యాపార సంస్థ డబుల్ హార్స్ బ్యాగ్‌లు పంపిణీ చేసింది. పెసర్లంక వసంతదుర్గ శిష్య బృందం కూచిపూడి నాట్యం ప్రదర్శించారు. మారీసుపేటలోని చంద్రమౌళేశ్వరస్వామి ఆలయంలో బాలత్రిపురసుందరి అమ్మవారిని మహాకాళిదేవిగా అలంకరించారు. కథగానసుద వి.నాగమణి హరికథాగానం చేశారు. దేవీ చౌక్‌లో రాజరాజేశ్వరి అమ్మవారిని మహాకాళిగా అలంకరించారు. టీవీఎస్ శాస్త్రి బృందం భక్తి సంకీర్తనలు ఆలపించారు.

గ్రామాల్లో పల్లెపండుగకు సన్నాహాలు చేయండి: డీపీవో నాగసాయి

తెనాలి రూరల్, అక్టోబరు 10: పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుంచి 20వరకూ తలపెట్టిన పల్లెపండుగ కార్యమాలకు సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని డీపీవో నాగసాయికుమార్ ఆదేశించారు. గురువారం పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయంలో సబ్‌డివిజన్ పరిధిలోని ఈవోపీఆర్డీలు, కార్యదర్శులతో డీపీవో నాగసాయికుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగసాయికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మౌళిక సౌకర్యాలు మెరుగుపరిచి మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పనిచేస్తోందన్నారు. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లోని సీసీ రోడ్లు, రోడ్ల మరమ్మతులు ఇతర సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో స్వరూపారాణి, తెనాలి ఈవోపీఆర్డీ వైవీడీ ప్రసాద్, పలువురు ఎంపీడీవోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాశీలో తెనాలి కళాకారుల నృత్య ప్రదర్శన

తెనాలి అర్బన్, అక్టోబరు 10: తెనాలికి చెందిన శ్రీలక్ష్మీ కూచిపూడి నృత్య కళాకేంద్రం విద్యార్థులు కాశీలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. విశ్వనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో నృత్య ప్రదర్శనకు అవకాశం కల్పించారని కళాకేంద్రం గురువు వెంకటలక్ష్మి గురువారం తెలిపారు. హస్సీ ఘాట్‌లో గంగానది ఒడ్డున నృత్య ప్రదర్శన ఇచ్చామన్నారు. అయోధ్య బాలరాముని మందిరంలో కూడా నృత్య ప్రదర్శన ఇచ్చినట్లు తెలిపారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: అర్బన్ సీఐ

పొన్నూరు టౌన్, అక్టోబరు 10: ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని అర్బన్ సీఐ కె రవికిరణ్ అన్నారు. పట్టణంలోని పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో గురువారం వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవికిరణ్ మాట్లాడుతూ సైబర్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, అపరిచితులు ఫోన్లుచేసి బ్యాంక్ వివరాలు, పాన్‌కార్డుల వివరాలు, వన్‌టైన్ పాస్‌వర్డులు అడిగితే తెలియజేయవద్దని సూచించారు. అలాగే అపరిచితులు ఫోన్లుచేసి అనుమానాస్పదంగా మాట్లాడితే తక్షణమే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో అర్బన్ పోలీసులు, వ్యాపారులు పాల్గొన్నారు.

హక్కుల ఉద్యమ నేత బాలగోపాల్‌కు ఘన నివాళి

పొన్నూరు టౌన్, అక్టోబరు 10: హక్కుల ఉద్యమంలో బాల గోపాల్ పాత్ర ఎనలేనిదని మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జీఎస్ రాయిల్ అన్నారు. మానవ హక్కుల వేదిక కార్యాలయంలో గురువారం హక్కుల ఉద్యమ నాయకుడు డాక్టర్ కె బాలగోపాల్ 15వ వర్ధంతిని నిర్వహించారు. బాలగోపాల్ చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మన్నవ హక్కుల వేదిక వ్యస్థాపకుడిగా బాలగోపాల్ చేసిన కృషిని మననం చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆకురాతి మురళీకృష్ణ, తోడేటి శ్రీనివాస్, కిషోర్, బలగాని వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత రతన్ టాటా: బన్‌బాబు

చేబ్రోలు, అక్టోబరు 10: నేటి యువతకు నిజమైన స్ఫూర్తి ప్రదాత రతన్‌టాటా అని ప్రెసిడెన్సీ స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి బన్‌బాబు అన్నారు. రతన్ టాటా మృతికి గురువారం చేబ్రోలు ప్రెసిడెన్సి స్కూల్‌లో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బన్‌బాబు మాట్లాడుతూ భారత్ రత్నకు నిజమైన అర్హుడు రతన్ టాటానే అన్నారు.

రాయితీపై వంట నూనెల విక్రయ కేంద్రాలు ప్రారంభం

పొన్నూరు టౌన్, అక్టోబరు 10: పొన్నూరు పట్టణంలో రాయితీపై వంట నూనెను విక్రయించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రశాంతి గురువారం తెలిపారు. ఈ ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్ లీటర్ రూ.119, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.130కి లీటర్ విక్రయించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని సత్యనారాయణ ట్రేడర్స్, వినాయక ఆయిల్ ట్రేడర్స్, విఘ్నేశ్వర ఆయిల్ అండ్ జనరల్ ట్రేడర్స్, వెంకట గాయత్రీ ట్రేడర్స్, వెంకటేశ్వర ఆయిల్ జనరల్ ట్రేడర్స్, వెంకట సత్యసాయి అయిల్ ట్రేడర్స్‌లో ఈ ధరలకు వంట నూనెలు విక్రయిస్తునట్లు చెప్పారు.

అలరిస్తున్న నాటికలు

తెనాలి అర్బన్, అక్టోబరు 10: తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రదర్శిస్తున్న సాంఘిక నాటిక, నాటక, పౌరాణిక నాటకాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. వీణా అవార్డ్స్ నాటకోత్సవాలు-2024 పేరిట కళల కాణాచి, వేద గంగోత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాటక పోటీలు నిర్వహిస్తున్నారు. గురువారం నాలుగు నాటికలు ప్రదర్శించారు. హైదరాబాద్ కళాంజలి కళాకారులు ప్రదర్శించిన యుద్ధం పద్య నాటకాన్ని భాస్కరచంద్ర రచించగా, కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం, విజయవాడ యంగ్ థియేటర్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ కళాకారులు ప్రదర్శించిన 27వ మైలురాయి సాంఘిక నాటకాన్ని మాధవ్ రచించగా, వాసుదేవరావు దర్శకత్వం, హైదరాబాద్ మిత్ర క్రియేషన్స్ కళాకారులు ప్రదర్శించిన ఇది రహదారి కాదు నాటకాన్ని భాస్కరచంద్ర రచించగా, ఎస్ఎం భాషా దర్శకత్వం, చిలకలూరిపేట మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్ కళాకారులు ప్రదర్శించిన మా ఇంటిలో మహాభారతం నాటికను రవీంద్రబాబు రచించగా వెంకటేశ్వరరావు దర్శకత్వం వహించారు. కమిటీ అధ్యక్షుడు బుర్రా సాయిమాధవ్, చెరుకుమల్లి సింగారావు, జీవిజయ్ తదితరులు నగదు పారితోషికాలు అందజేశారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

రేపు ఆయుధ పూజ

తెనాలి అర్బన్, అక్టోబరు 10: ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి పురస్కరించుకుని ఆయుధ పూజ నిర్వహించనున్నట్లు నగర సంఘచాలక్ కొల్లు సత్యనారాయణ తెలిపారు. కొత్తపేటలోని దేవీప్రియ ఫంక్షన్ హాలులో శనివారం ఉదయం నిర్వహించే కార్యక్రమంలో గుంటూరు ప్రముఖ్ కలగా శ్రీనివాస్ ప్రసంగిస్తారని, సంఘ సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

రుణాలను సక్రమంగా చెల్లించాలి: ఏపీఎం రమాదేవి

కొల్లిపర, అక్టోబరు 10: బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి అన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో డ్వాక్రా మహిళలతో ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు సభ్యులు పొదుపును సక్రమంగా చేసుకుంటే అధికంగా రుణాన్ని పొందటానికి అవకాశం ఉందన్నారు.





ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ABN, ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ మరియు కొల్లిపర మండల ప్రజలకు దసరా, దీపావళి శుభాకాంక్షలు

	బొల్లిముంత పోతురాజు మండల ఉపాధ్యక్షులు, అత్తోట
అవుతు బసవపున్నారెడ్డి ఎంపీటీసీ, తూములూరు	అద్దంకి బోసుబాబు మండల ఉపాధ్యక్షులు, దావులూరు
ఆరిమండ కృష్ణారెడ్డి సొసైటీ అధ్యక్షులు, కొల్లిపర	కొరారు వరప్రసాద్ సొసైటీ అధ్యక్షులు, అత్తోట
పచ్చవ రమేష్ మాజీ ఎంపీటీసీ, సిరిపురం	బొల్లు కరుణశ్రీ సర్పంచ్, పిడపర్తిపాలెం
డి. రత్నబాబు సర్పంచ్, పెడపర్రు	చందు బాబురావు సర్పంచ్, చక్రాయపాలెం
సిద్దెల చంద్రబోస్ సర్పంచ్, చెముడుబూడు	బాణావత్ అరుణాబాయ్ సర్పంచ్, తూములూరు
అంబటి సంధ్యదేవి సర్పంచ్, దావులూరు	విజయ్‌కుమార్ సీసీ, కొల్లిపర
టి. మధు సీసీ, కొల్లిపర	జి. సీతామహలక్ష్మి ఎమ్.ఎస్.ఎ, కొల్లిపర
మొర్ల శ్రీనివాసులు లాకు సూపరిండెంట్, కొల్లిపర	ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది కొల్లిపర
కొల్లిపర రాజేంద్ర ఎంపీఈవో, కొల్లిపర	బి. చిన్నామ్మాయి ఎంపీఈవో, కొల్లిపర
బి. అనూష ఎంపీఈవో, కొల్లిపర	ఎ. రాఘవ ఎంపీఈవో, కొల్లిపర
డా॥ సి.హెచ్. లక్ష్మీ సుధ మండల వైద్యాధికారి, కొల్లిపర	డా॥ ప్రియాంక వైద్యాధికారి, మున్నంగి



ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ABN, ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ మరియు కొల్లిపర మండల ప్రజలకు దసరా, దీపావళి శుభాకాంక్షలు

	భీమవరపు పద్మావతి ఎంపీపీ, కొల్లిపర	వి. విజయలక్ష్మి ఎంపీడీవో, కొల్లిపర
జి. సిద్ధార్థ తహశీల్దార్, కొల్లిపర	కోటేశ్వరరావు ఎస్.ఐ, కొల్లిపర	ఎ. వెంకట్రావు మండల వ్యవసాయాధికారి, కొల్లిపర
తిప్పారెడ్డి మనోహర్‌రెడ్డి ఎఎస్ఓ, కొల్లిపర	అవుతు సాంబిరెడ్డి పంచాయతీరాజ్ ఏఈ, కొల్లిపర	వి. ప్రతాప్‌రెడ్డి పరిపాలనాధికారి, కొల్లిపర
కె. సుధాకర్ ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, కొల్లిపర	బి. శ్రీనివాసమూర్తి సీనియర్ అసిస్టెంట్, కొల్లిపర	పి. ప్రదీప్‌కుమార్ విద్యుత్ ఏఈ, కొల్లిపర
కె. రమాదేవి ఏపీఎం, కొల్లిపర	పిల్లి రాధిక సర్పంచ్, కొల్లిపర	అవుతు కృష్ణారెడ్డి ఉపసర్పంచ్, కొల్లిపర
పచ్చవ సులోచనరాణి సర్పంచ్, సిరిపురం	వల్లభాపురం నిర్మల సర్పంచ్, వల్లభాపురం	అవుతు పోతురెడ్డి ఉపసర్పంచ్, వల్లభాపురం
పాలడుగు జోగేంద్రరావు సర్పంచ్, హనుమాన్‌పాలెం	తాతా శ్రీలక్ష్మి సర్పంచ్, అన్నవరం	తోడేటి రాజేశ్వరి సర్పంచ్, అన్నవరంలంక
దేశబోయిన నాగపుష్పేశ్వరరావు సర్పంచ్, అత్తోట	వేమూరి దీనమ్మ సర్పంచ్, మున్నంగి	సీహెచ్ భార్గవ్ ఈవోపీఆర్డీ, కొల్లిపర
శ్రీనివాసరావు సర్పంచ్, దంతలూరు	అడపాల నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ, చక్రాయపాలెం	మర్రెడ్డి వెంకటరెడ్డి మండల కో-ఆర్డినేటర్, కొల్లిపర
కుప్పాల సాంబశివరావు పంచాయతీరాజ్ వర్క్ఇన్‌స్పెక్టర్, కొల్లిపర	డి. చంద్రశేఖర్‌రెడ్డి వర్క్ఇన్‌స్పెక్టర్, కొల్లిపర	జి. శివసత్యనారాయణ సబ్ ఇంజనీర్, కొల్లిపర
కె. శామ్యూల్ ఆర్ ఐ, కొల్లిపర	అట్ల పోతురాజు ఎస్ఎ, కొల్లిపర	భీమవరపు కళాధరి వీఆర్వో, చివలూరు